# మెరుపు

భమిడిపాటి భాస్కర రామారావు

ప్యూన్ అప్పల కొండ హడావిడిగా అడుగుపెట్టాడు సెక్షన్‌లోకి అతడి చేతిలో పెద్ద దొంతిగా కవర్లున్నాయి సీటు సీటు దగ్గరా ఆగి ఒక్కొక్క కవరు చొప్పున యిస్తున్నాడు అప్పల కొండ హడావిడి చూశాడు శర్మ శర్మ కూడా ఆ సెక్షన్‌లో ఓ గుమాస్తా ఆపీసరు మహాశయుల పుత్రరత్నం తాలూకు పుట్టిన రోజు పిలుపు కాదుకదా అని మనస్సులో గతుక్కుమన్నాడు బడుగు గుమాస్తా శర్మ పుట్టినరోజు పార్టీ అయితే తప్పక ఏవో ఒక ప్రజంటేషన్ పట్టుకువెళ్లాలి అదే ఆపీసరుగారింట నయితే వేరే చెప్పాలా' అసలే అది నెలలో ఆఖరువారం చేబదులు యివ్వగల చేవ ఎవరికి మాత్రం ఉంటుంది శర్మ ఆలోచనలు ఓ కొలిక్కి రాలేదు


ఈలోగా అప్పలకొండ శర్మ టేబుల్ ముందుకు వచ్చాడు బెరుకు బెరుకుగానే అప్పలకొండ అందిస్తున్న కవరందుకుంటూ ఏమిటోయ్ అప్పలకొండా హడావిడి? అని అడిగాడు నవ్వలేక నవ్వుతూ

కవరు చూచుకోండి సార్! మీకే తెలుస్తుంది స్టయిలుగా అంటూ వచ్చినంత హడావిడిగానూ మరో టేబుల్ వైపు ఉరికాడు అప్పలకొండ

ఓరి వీడి స్టయిలు బంగారంగాను' అని మనసులో అనుకున్నాడు శర్మ కవరు తెరిచాడు శర్మ కవరులో పసుపు పచ్చరంగు కాగితం వుంది అది ఆపీసు స్టేషనరీ భాపతు డూప్లికేటింగు పేపరు అది ఓ ఆహ్వాన పత్రిక ఇంగ్లీషులో సైక్లో స్టయిల్ చేయబడి ఉంది

విషయం చదివాడు అదే ఆఫీసులో మరో సెక్షన్‌లో పని చేస్తున్న శాస్త్రి అనే వ్యక్తికి సన్మానం అని ఉంది ఆ ఆహ్వాన పత్రికలో ఆదే రోజు సాయంత్రం అయిదుంపావుకు కాన్ఫరెన్స్ హాల్లో టీ పార్టీ యూనియన్ సెక్రటరీ పేర ఉంది ఆహ్వానం

ఆ ఆహ్వానమూ, విషయం ఏమిటో పూర్తిగా తెలియని అసమగ్ర ఆహ్వాన పత్రికా కొంత గందర



# ఇవేమన పద్యాలు




పేదవాని బాధ సెనుభూతమై యుండు
చూడలేని బాధ చూడరాదు
కలుగువాని బాధ కనులజూడగరాదు
విశ్వదాభిరామ వినురవేమ.

గోళానికి కారణమైనా తానూహించిన ప్రమాదం కానందుకు తేలికగా నిట్టూర్చాడు శర్మ

ఇంతలో అప్పలకొండ తిరిగి వస్తూ కనిపించాడు మనసులో కుతూహలం ఆపులేక, అప్పలకొండా మాట ఇంతకూ శాస్త్రిగారికి ఎందుకు సన్మానం చేస్తున్నట్టు? అని అడిగాడు శర్మ

అడిగిన దానికి సూటిగా జవాబు చెప్పడం అప్పలకొండకు ఎప్పుడూ అలవాటు లేదు ఆ సంగతి శర్మకు చాలాసార్లు అనుబవం అయింది అయినా అడిగాడు

తినబోతూ రుచి అడగడం ఎందుకుసార్! అని వెళ్ళిపోయాడు అప్పలకొండ

ఓరి వీడి స్టయిలు బంగారంగాను మరోసారి మనసులో అనుకోకుండా ఉండలేక పోయాడు శర్మ

ఎధైనా ఓ విషయం బుర్రలో దూరిందంటే అది పురుగులా దొలుస్తూనే ఉంటుంది అది తేలేదాకా నిద్రపట్టదు శర్మకు అప్పలకొండ తెలిసి కూడా చెప్పలేదు సెక్షన్‌లో మిగతా వాళ్ళ ముఖాలు కూడా తనలాగే ఉన్నట్టు గ్రహించాడు శర్మ విషయం తేలితే కాని ఫయిలు ముందుకు కదలదు ఫయిలు ఆరోజు పూర్తి చెయ్యకపోతే ఆఫీసరు అగ్గిరాముడవుతాడు ఎలాగ? చివరకు శాస్త్రినే అడిగి తెలుసుకోవాలన్న నిశ్చయానికి వచ్చాడు

ఇంతలో లంచ్ బ్రేక్‌కు వేళయింది ఎలా ఉన్న ఫయిలు నలాగే కట్టకట్టి శాస్త్రి సెక్షన్‌కు చేరుకున్నాడు శర్మ

శాస్త్రి సీటులో లేదు

ఎంక్వయిరి చెయ్యగా శాస్త్రి కేంటీన్‌కు వెళ్ళినట్టు తేలింది

ఆఘ మేఘాలమీద కేంటిన్‌కు చేరుకున్నాడు శర్మ అక్కడా నిరాశే ఎదురయింది సాయంత్రం పార్టీకి కావలసిన అయిటమ్స్ పురమాయించి శాస్త్రి, యూనియన్ సెక్రటరి అంతకు కొద్ది క్షణాలకు ముందే వెళ్ళిపోయినట్టు తెలిసింది ఓ టీ త్రాగి వెనుదిరిగాడు శర్మ

పరధ్యానంగా నడుస్తున్న శర్మకు శాస్త్రి కంఠం వినబడింది సడన్‌బ్రేకు వేసిన బస్సులా నిలబడిపోయాడు శర్మ అప్పటి కతడు సరిగ్గా కాన్ఫరెన్స్ హాలు ముందు ఉన్నాడు శాస్త్రి, యూనియన్ సెక్రటరి కలిసి లోపల స్వీపరుచేత బల్లలూ కుర్చీలు క్రిందపరచి ఉన్న కార్పెట్టు తుడిపిస్తూ కనిపించారు

తనూ లోపల కడుగుపెట్టాడు శర్మ ఆపీసు అటెండర్లలో ఒకడైన అప్పారావు మైకు ఏర్పాటు చూస్తున్నాడు లోపలకు వచ్చిన శర్మవైపు పలకరింపుగా చూచి చిరునవ్వు నవ్వాడు శాస్త్రి

శర్మ శాస్త్రివైపు నడిచి, ఏమిటి శాస్త్రిగారూ విశేషం? అని అడిగాడు

మీకు యిన్విటేషన్ అందిందా లేదా? సీరియస్‌గా అడిగాడు శాస్త్రి

అందింది మహానుబావా! అందుకే ఈ ఉత్సుకత అన్నాడు శర్మ

శాస్త్రి అందుకేమి బదులివ్వలేదు ఓ చిరునవ్వు మాత్రం అలవోకగా విసిరాడు

ఇంతకు విశేష ఏమిటో మాత్రం చెప్పారు కాదు మళ్ళీ అడిగాడు శర్మ

శాస్త్రి అదోలా చూచాడు శర్మ వైపు

మితిమీరిన తన కుతూహలం శాస్త్రిలో తన పట్ల చులకనభావం కలిగించిందా అనుకున్నాడు శర్మ శాస్త్రి చూపు చూచి మనసుకు కాస్త కష్టమనిపించింది శాస్త్రిపోజు చూచాక అయినా తన మనోబావాలు బయటకు వ్యక్తం కాకుండా నిగ్రహించుకున్నాడు శర్మ

బాగానే ఉంది శాస్త్రిగారూ! ఇంతకు విశేషం మాత్రం చెప్పరన్నమాట దెబ్బతిన్న ముఖాన నవ్వు పులుముకుని అడిగాడు శర్మ

శాస్త్రి చటుక్కున కుడి మణికట్టుకు కట్టుకున్న తన వాచికేసి చూచాడు తరువాత శర్మ వైపు తిరిగి, శర్మగారూ! యిప్పుడు టయిమెంతయింది? అని అడిగాడు

శర్మతన ఎడమ మణికట్టుకున్న వాచీ వైపు చూడబోయాడు శాస్త్రి అందుకవకాశం యివ్వకుండా తనే అందుకుని, రెండయిందిగా అన్నాడు

శర్మ శాస్త్రివైపు అయోమయంగా చూడసాగాడు

శాస్త్రి తిరిగి అందుకున్నాడు చూడండి శర్మగారూ! మరో మూడుంపావు గంటలు ఆగలేరా? అని, శర్మగారూ! కొన్నిటిని చివరి నిముషంవరకూ ఆగిచూడాలి అప్పుడు మాత్రమే అందులో ఉండే 'థ్రిల్లు' మన అనుబవానికి వస్తుంది ఏమంటారు? అంటూ ముఖ, కర, చరణాది

అవయవాలతో చిన్నసైజు డ్రిల్లు చేశాడు శాస్త్రి కాస్త దర్పంకూడా ధ్వనించింది అతడి స్వరంలో

ఓరి నీ థ్రిల్లుతో డ్రిల్లుమండా!' అని మనసులో అనుకుని వెనుదిరిగాడు శర్మ పార్టీ వేళదాకా ఫయిలుతో కుస్తీ పట్టాడు

ఆఫీసు గడియారం అయిదు కొట్టింది మెల్లగా కాన్ఫరెన్స్ హాలుకు చేరుకున్నాడు శర్మ హాలులో వేదిక వేదికమీద నీటుగా సర్దిన టేబులు టేబులుమీద ఫ్లవరు వాజులు వాటి మధ్య ఊదువత్తుల స్టాండు మూతలు పెట్టిన మంచినీళ్ల గ్లాసులు కూడాఉన్నాయి టేబులు మీద ఊదువత్తుల సుగంద పరిమళాలు హాలు నలుమూలలకూ వ్యాపిస్తున్నాయి ఆపీస్ స్టాప్ ఒక్కొరొక్కరే వచ్చి ఆసనా లలంకరిస్తున్నా రప్పటికే

అందరికంటె వెనుకగా యూనియన్ సెక్రటరీ, అతడితో ఆఫీసు చీప్ పర్సనల్ మేనేజరు, వారి వెనుక శాస్త్రి వస్తూ కనుపించారు వారికి కొంచెం వెనుకగా మెడలో కేమరాతో సహా ఒకానొక స్థానిక దినపత్రిక విలేకరి కూడా వచ్చాడు

'ఇంకా ఏమిటో అనుకున్నాను హంగూ ఆర్భాటం చూడగా యిదేదో పెద్ద కథలాగే ఉందే!' మనసులోనే మరోసారి అనుకున్నాడు శర్మ

ముందుగా యూనియన్ సెక్రటరి వేదిక నెక్కాడు

'ఉప్! ఉప్!' అని నోటితో ఊది మైక్ టెస్ట్ చేశాడు

` క్రామేడ్స్!' అంటూ మొదలుపెట్టాడు అతడు యూనియన్ సెక్రటరి అయిన దగ్గరనుండి మైక్ దొరికితే చాలు 'క్రామేడ్స్' అంటూ మొదలుపెట్టి సబలో కూచున్న వాళ్లను ఊదరగొట్టి విడిచిపెట్టడం బాగా అలవాటయింది

యూనియన్ సెక్రటరి అబ్యర్థన మేరకు ఛీప్ పర్సనల్ మేనేజరుగారు ఆనాటి సబా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆసనం అలంకరించారు తరువాత శాస్త్రిని కూడా వేదికపైకి రమ్మని ఆహ్వానించాడు సెక్రటరి

శాస్త్రి హుందాగా కాలర్ సవరించుకుంటూ వేదికనెక్కాడు

అందరికీ కాఫీ ఫలహారా లందించారు కేంటీన్ బేరర్లు అక్కడికి ఆ కార్యక్రమం పూర్తయింది

చీఫ్ గెస్టుగారు మైకు ముందు నిలబడ్డారు ఒకమారు గొంతు సవరించుకున్నారు

ఈ దినం నిజంగా సదినం ముఖ్య అతిదిగారు ఉపన్యాసం మొదలుపెట్టారు

ముందు వరసలోనే ఆశీనులై ఉన్న భజన రాయుళ్ళు హాలు దద్దరిల్లేటట్టు కరతాళధ్వనులు గావించారు

చీప్ పర్సనల్ ఆఫీసరుగారి ముఖం వెయ్యి వాట్ల బల్బులా వెలిగింది ఆనంద తరంగిత ముఖంతో ఆగమన్నట్లు చే సంజ్ఞ చేశారు

మరుక్షణంలో తప్పట్లాగాయి

ఈ దినం నిజంగా సుదినం ఆయన తిరిగి మొదలుపెట్టారు

ఎందుకంటారా? అని ప్రశ్నించారు చిరునవ్వు

# మెరుపు

ముఖ కమలం మీద లాస్యం చేస్తుండగా ఒక్క క్షణం ఆగారు

అదే పోజులో శాస్త్రి వైపు ఓ మారు చూచారు చీ ప మే గారు శాస్త్రి హుందాగా కుర్చీలో కదిలాడు

మన మధ్య నిజంగా యింతటి నిగూఢ శక్తులు గల వ్యక్తిని పెట్టుకుని యిన్నాళ్ళూ మనం తెలుసుకోలేకపోయాం అందుకు మనం నిజంగా సిగ్గుపడాలి క్షణం ఆగారు ఛీ ప మే

హియర్! హియర్! మరలా బజనరాయుళ్ళ చప్పట్లు, కేకలు

ఛీ ప మే గారు చెరగని చిరునవ్వుముఖంతో బజనరాయుళ్ళ వైపు చూచారు గర్వంగా ఆగమన్నట్లు సౌజ్ఞ చేశారు

చప్పట్లాగాయి ఛీ ప మే గారు తిరిగి మొదలు పెట్టారు

ఈనాటికయినా గుర్తించ కలిగినందుకు నేను నిజంగా గర్విస్తున్నాను ఈ శాస్త్రి ఇంత చక్కగా కథలు వ్రాయగలడని నాకింతకు ముందు తెలియదు ఈనాటి కయినా తెలుసుకో కలిగి-నందుకు నన్ను నేనే అబినందించుకుంటున్నాను అని ఒక్క క్షణం ఆగారు

శాస్త్రి వ్రాసినది అప్పటికి ఆ కథ ఒక్కటేనన్న సంగతి కూడా ఆయనకు తెలియదు పాపం అదిన్నీగాక ఆయనకు కళలన్నా తత్సంబందమయిన సంస్కృతీ సభలన్నా ఒంటికి కారం రాచుకున్నట్టు ఉంటుంది అయితే ఏమి? ఆ సభకు ఏదో ప్రయోజనాన్ని ఆశించి ఆయననే ముఖ్య అతిదిగా చేశారు మరి

ఆయన తిరిగి మొదలుపెట్టారు మీ యూనియన్ సెక్రటరి వచ్చి యిలాటి కళాకారుణ్ణి సన్మానించ పూనుకున్నామనీ, ఆ సభకు మీరే చీఫ్ గెస్టుగా ఉండాలని కోరాడు దానిని వో మహద్భాగ్యంగా బావించాను కాదనలేక పోయాను అంటూ ఆయనకు తోచినవి ఏవో అవాకులూ చెవాకులూ చెప్పి ఆయన యమ్ యస్ సి చదివినప్పుడు మెయిన్‌గా తీసుకున్నది భూతత్వ శాస్త్రం కావడంతో, విశ్వంలో భూమి ఆవిర్భావం దాని పరిణామక్రమం వగైరాల గురించి ఏకదాటిగా ఓ గంటపాటు చడామడా ఉపన్యశించి వదిలిపెట్టారు బల్లమీద ఉన్న నీళ్ళ గ్లాసెత్తి గటగటా త్రాగి కూచున్నారు ఆయనగారి ఉపన్యాసపు ధాటికి వేదిక మీద కూచున్న యితరులు కూడా గొంతు తడపుకున్నారు సబాస్తారులకు మాత్రమే దిక్కు తోచలేదు లేచి బయటకు పోదామంటే వేదిక మీదనున్న వ్యక్తి సాక్షాత్తు చీఫ్ పర్సనల్ మేనేజరయ్యె

- యూనియన్ సెక్రటరి ఓ దండ అందించాడు ముఖ్య అతిదిగారు తిరిగి తమ ఆసనం నుండి లేచి సదరు దండను శాస్త్రి మెడలో వేశారు ఆ తరువాత పెన్ను, బాల్ పెన్ను కలిసి ఉండే సెట్టు ఒకదానిని ఆయనకు అందించాడు సెక్రటరి, ఆయస దానిని శాస్త్రికి అందించారు ఆయన శాస్త్రితో కరచాలనం కూడా యదావిదిగా చేశారు


హంగామాలో వీసమెత్తు కూడా చేజారి పోనీకుండా తన కేమరాలో బందించాడు స్థానిక పత్రిక విలేకరి

మొత్తం తంతు అంతా పూర్తి అయ్యేటప్పటికి శర్మకు అర్థమైనది ఏమిటయ్యా అంటే, ఆ నెలలో ఒకానొక మాసపత్రికలో శాస్త్రి వ్రాసిన కథ ఒకటి అచ్చయిందనీ, దానిని పురస్కరించుకుని తమ యూనియన్‌వాళ్ళు అతడిని సన్మానించారనీ తేలింది

మరునాడు ఆ వివరాలన్నీ స్థానిక దినపత్రికలో ఫోటోలతో సహా వచ్చాయి తమకు నచ్చిన వారిని ఆకాశానికి ఎత్తడం, కానివారిపై కారు కూతలు వ్రాయడం ఆ పత్రికకు అనువాయితీ అన్న సంగతి శర్మకు బాగా తెలుసు

ఏమైనా శాస్త్రి పట్ల శర్మకు ఆరాధనా భావం పెరిగింది

ఓనాడు లంచ్ అవర్లో శాస్త్రిని కలిశాడు శర్మ



శాస్త్రిగారూ! కథలు ఎట్లా వ్రాస్తారండి? అని అడిగాడు

శాస్త్రి చిద్విలాసంగా ఓ చిరునవ్వు నవ్వాడు జేబులోంచి సిగరెట్టు పెట్టె బయటకు తీశాడు సిగరెట్టొకటి బయటకు తీశాడు దానిని పెదిమల మధ్య బిగించి వెలిగించాడు ఉంగరం వ్రేలుకూ మధ్య వ్రేలుకూ మధ్యగా సిగరెట్టు ఉండేటట్లు సిగరెట్టును పట్టుకుని గుప్పిడి మూసి చూపుడు వ్రేలు బొటన వ్రేలు సున్నాలా దగ్గరగా మూసి ఉన్న చోటును పెదవులకు తాటించి గంజాయి దమ్ములా ఒక్క పీల్పు పీల్చాడు

ముక్కుల వెంబడీ నోటి వెంబడీ పొగ విడుస్తూ ఏం? మీకూ రాద్దామని ఉందేమిటి? అని అడిగి, మరలా ఓ దమ్ము లాగి చూడండి శర్మగారూ! చేపకు నీటిలో ఈదడం ఎవరు నేర్పారు? పక్షికి గాలిలో ఎగరడం ఎవరు నేర్పారు? అని అడిగాడు భావగర్భితంగా

అంటే ప్రయత్నం వల్ల వ్రాయవచ్చంటారా? అడిగాడు శర్మ

ఒక అజ్ఞాని వైపు చూచినట్లు చూచాడు శాస్త్రి వైపు మధ్య వ్రేలుకూ ఉంగరం వ్రేలుకూ మధ్య బిగించి ఉన్న సిగరెట్టు తాలూకు నుసి ఒక్క చిటిక వేసి దుల్పగొట్టాడు శాస్త్రి

శర్మగారూ! కోకిల తియ్యగా కూస్తుంది ఎంత లేత మామిడి చిగుళ్ళు మేసినా మరో పక్షి అలా కూయగలదా? సాహిత్యం కూడా అంతేనండీ! అందులో నూ కథలువ్రాయడమా? దానికి జన్మాంతర సంస్కారం ఉండాలండీ! మజాకా కాదు అన్నాడు శాస్త్రి

శాస్త్రి చెప్పినది నిజమే కావచ్చు కాని అతడు చెప్పిన తీరుకు మనసు నొచ్చింది శర్మకు అహం దెబ్బతింది పట్టుదల పెరిగింది ఎలాగైనా తనూ ఓ కథ వ్రాయాలనుకున్నాడు అలా వ్రాసి శాస్త్రి అభిప్రాయం తప్పని ఋజువు చెయ్యాలనుకున్నాడు 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అని చిన్నప్పుడు చదివినది మననం చేసుకున్నాడు

అది లగాయతూ వ్రాయడం మొదలుపెట్టాడు కాని, పత్రికలకు పంపడం ఆలస్యం గోడకు కొట్టిన రబ్బరు బంతిలా తిరిగి రాసాగాయి శాస్త్రి ఆ కథ తరువాత మరేమి వ్రాయకపోయినా (ఒక వేళ

# మెరుపు

వ్రాసినా ఎక్కడా చెల్లకపోయినా) శర్మను ఎద్దేవా చేస్తుండేవాడు అది చూచి

ఓనాడు యూనియన్ సెక్రటరీ తారసపడ్డాడు శర్మకు శర్మ వ్రాసిన కథలు తిరిగివస్తున్న వైనం అతడికి తెలుసు అందుకే శర్మనుద్దేశించి, శర్మగారూ! వలానా పత్రికకు ఓ కథ పంపించవయ్యా! పారితోషికం ఇవ్వరుగాని సరిచేసి ప్రచురిస్తారు ఒక్క కథంటే ఒక్క కథ అచ్చయ్యిందనిపించుకో చాలు మిగిలిన భారం నామీద వదలిపెట్టు సన్మానం ఘనంగా ఏర్పాటు చేసే పూచీ నాది అని నవ్వి, సన్మానం ఖర్చులు మాత్రం నీవి సుమా! అన్నాడు

'శాస్త్రి సన్మాన రహస్యం యిదన్న మాట మనసులో అనుకున్నాడు శర్మ

సెక్రటరీ మాటలకు, థాంక్స్ అని మాత్రమే అన్నాడు

'ఛీ! సన్మానం కోసం ఎవరేడుస్తున్నారు?కాకపోయినా అలాటి స్వయంకృతక సన్మానం కంటే చావడం మేలు కదా! మనసులో అనుకున్నాడు శర్మ

శర్మకు మరో ఊరికి బదిలీ అయింది

కథలు వ్రాయడం మాత్రం మానలేదు అయితే ఈసారి కలం పేరుతో వ్రాయడం మొదలుపెట్టాడు

పత్రికారంగంలో నే మొట్ట మొదటిదని చెప్పవలసిన ఒకానొక వారపత్రిక వారు మొట్టమొదటిసారిగా అచ్చువేశారు దానితో అతడి ఉత్సాహం యినుమడించింది అదే కలం పేరుతో బానిస బ్రతుకుల హీన చరిత్రలూ, ఆఫీసర్ల దురహంకారపు వైనాలూ, అబలల అగచాట్ల గాథలూ, మదిరా పాన మహమ్మారి మాయాజాలాల గూర్చి హృద్యంగా సర్వజనాహ్లాదంగా వ్రాయసాగాడు శర్మ వాటిలో చాలా వాటికి బహుమతులు కూడా అందుకున్నాడు శర్మ

మధ్యలో ఓసారి ఆఫీసు పనిమీద తాను మొదట పనిచేసిన ఊరు వెళ్ళాడు శర్మ శాస్త్రి యింకా అక్కడే ఉన్నాడు

ఏమండీ శాస్త్రి గారూ! ఈ మధ్య మీరేమి వ్రాస్తున్న జాడ లేదే! యదాలాపంగా అడిగాడు శర్మ

శాస్త్రి ఒక్క క్షణం ఆలోచించాడు చిటికె వేసి సిగరెట్టు నుసి రాల్చాడు వ్రాయలేదని చెప్పడానికి అహం అడ్డు వచ్చింది అందుకే, వ్రాయకేమండీ! ప్రముఖ పత్రికలన్నిటిలోనూ పుంఖానుపుంఖంగా వస్తూనే ఉన్నాయి అన్నాడు

నా కళ్ళు బడనేలేదు సుమండీ! అన్నాడు శర్మ

పడినా మీరెలా గుర్తించ కలరులెండి శాస్త్రి అహంకారపు జవాబు

అదేం అలా అంటున్నారు?

ఈమధ్య కలం పేరుతో వ్రాస్తున్నానులెండి

అలాగటండీ! ఇంతకూ అంతటి మహద్భాగ్యం పొందిన ఆ శుభ నామం ఏమిటో? అడిగాడు శర్మ

మెరుపు చెప్పాడు శాస్త్రి

శాస్త్రి చెప్పినది విని ఆశ్చర్యపోయాడు శర్మ

ఏం? నమ్మలేకపోతున్నారా? అడిగాడు శాస్త్రి

శర్మ తనను తాను సంబాళించుకుని, అబ్బెబ్బె! ఎంత మాట! అన్నాడు

శాస్త్రికి ఉత్సాహం యినుమడించింది ఒక్క చిటికెతో సిగరెట్టు నుసి విదిల్చి, అంతే కాదండోయ్! ఆనందవర్ధన, ముకుందమూర్తి పేర్లతో వచ్చే కథలు కూడా నేను వ్రాసేవే!వాళ్ళిద్దరూ అచ్చులో తమ పేరు చూచుకోవాలని గోలపెడుతూంటే అప్పుడప్పుడు వాళ్ళ పేరున కూడా వ్రాస్తున్నాను విలాసంగా దమ్ము లాగుతూ చెప్పాడు శాస్త్రి

అలాగా! బాగుందండీ! సెలవు చేతులు జోడించాడు శర్మ

మీ పేర కూడా ఒకటి వ్రాయమంటారేమిటి? అడిగాడు శాస్త్రి

నో! నో! థాంక్స్ చెప్పాడు శర్మ ।


★ ★ ★ ★


శాస్త్రిగారూ! వచ్చిన వారెలాగూ వచ్చారు గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు వెళ్ళే బదులు రాత్రి జనతాలో వెళ్ళరాదూ? అడిగాడు శర్మ

దేనికయినా ఫరవాలేదు అయినా ఏమిటి విశేషం?

ఏమిలేదు మీరూ సాహితీ ప్రియులే కదా! పైగా ప్రసిద్ధ కథకులు ప్రసిద్ధ దగ్గర ఒత్తుతూ అన్నాడు శర్మ

శాస్త్రి కొద్దిగా కలవరపడ్డాడు ఇంతకూ



విషయం చెప్పారు కాదు." అన్నాడు.

"అబ్బే! ఏంలేదు. ఈరోజు సాయంత్రం టౌన్‌హాల్లో చిన్న సాహితీ సదస్సు జరుగుతోంది. ఒకానొక కథా రచయితకు సన్మానం." అన్నాడు శర్మ.

"ఇంతకూ ఎవరికి సన్మానం?" అడిగాడు శాస్త్రి.

"మీకు బాగా పరిచయమైన పేరే అతడిది."

"ఎవరో చెప్పకూడదా?" అడిగాడు శాస్త్రి.

"శాస్త్రిగారూ! మరోలా భావించకండి. కొన్నిటికి జవాబు కోసం చివరి క్షణం వరకూ నిరీక్షించాలి. మీకు తెలియనిదేం ఉంది." అన్నాడు శర్మ.

★ ★ ★ ★

శాస్త్రి, శర్మ కలిసి టౌనుహాల్లో అడుగుపెట్టారు. సాహితీప్రియులు చాలామంది అప్పటికే అక్కడకు చేరి వున్నారు. శర్మతో పరిచయం ఉన్నవాళ్ళు అతడిని పలుకరిస్తున్నారు. మరి సన్నిహితులయిన ఒకరిద్దరు ఏదో మాట్లాడబోతే వాళ్ళను కళ్ళతోనే వారించాడు శర్మ. శాస్త్రిని తన మిత్రులకు పరిచయం చేస్తూ ముందు వరసలో ఉన్న ఒక కుర్చీలో శాస్త్రిని కూచోబెట్టి పక్క కుర్చీలో తనూ కూచున్నాడు శర్మ.

సభ ప్రారంభమయింది. స్థానిక కవిపుంగవుడు ఆనాటి ముఖ్య అతిథి. ముఖ్య అతిథి కార్యక్రమంలో మొదటి అంశం ప్రఖ్యాత కథా రచయిత శ్రీ 'మెరుపు'కు సన్మానం అని ప్రకటించాడు.

సాహితీ సమాఖ్య కార్యదర్శి మైక్ దగ్గర నిలబడి శ్రీ 'మెరుపు' గారిని వేదిక నలంకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాను." అన్నాడు.

శర్మ శాస్త్రి వైపు సాభిప్రాయంగా చూచాడు. శాస్త్రి బిత్తరపోయాడు. దొంగకు తేలు కుట్టిన చందమైందతడి పని.

ఆ రోజు ఉదయం పత్రిక చూచి ఉంటే అతడు శర్మతో వచ్చేవాడు కాదు.

సెక్రటరి మరలా పిలిచాడు.

శర్మ మెల్లగా లేచి వేదిక వైపు నడిచాడు.

శాస్త్రికి నవనాడులూ క్రుంగిపోయాయి. దించిన తల పైకి లేవలేదు. బాహ్యం జ్ఞానం నశించి బొమ్మలా అయిపోయాడు.

ఈలోగా మైక్‌లో శాస్త్రి పేరు వినిపించింది.

తల పైకెత్తి చూచాడు శాస్త్రి.

ఎదురుగా వేదికమీద మోయలేనన్ని దండలతో శాస్త్రిని వేదిక మీదకు రమ్మని ఆహ్వానించాడు శర్మ.

జీవంలేని బొమ్మలా వేదిక నెక్కాడు శాస్త్రి. శర్మ తనను ఏ విధంగా అవమానిస్తాడో అని భయం పట్టుకుంది శాస్త్రికి.

అతడి ముఖ భావాలు చదివిన శర్మ భయం లేదన్నట్లు శాస్త్రి భుజం తట్టి, సభ వైపు తిరిగి, 'ఈనాడు నేను ఈ అఖండ గౌరవానికి పాత్రుడను కాగలిగానంటే అందుకు కారణభూతులు ఈ శాస్త్రిగారే!" అని ఒక పెద్ద దండ తీసి శాస్త్రి మెడలో వేశాడు.

ఏమనడానికీ తోచని శాస్త్రి మెరుపు మెరి[illegible] వానిలా నిలబడిపోయాడు. □

# సాక్ష్యాన్ని మార్చుడంతో గందరగోళంలో పడిన కోర్టు!

అన్యాయం జరిగినట్లు కనిపించే ఒక కేసు గురించి నమ్మలేనంతగా అమెరికాలోని వార్తాపత్రికలన్నీ రాసాయి. ఇల్లినాయిస్‌లోని వేలాది పౌరులు ఫోన్లు, టెలిగ్రాములు, లేఖల ద్వారా రాష్ట్ర గవర్నర్ జేమ్స్ థాంప్సన్ కార్యాలయాన్ని నిరసనలతో ముంచెత్తారు. కుక్ కౌంటీ న్యాయమూర్తి, రిచర్డ్ శామ్యూల్స్ ఇలా ఎందుకు చేశారా అని ప్రతివారు ఆశ్చర్యపోయారు. మానభంగానికి గురైనట్లు చెప్పబడే కాథలిన్ క్రొవెల్ వెబ్ తాను అంతకముందు చెప్పిన సాక్ష్యాన్ని వెనక్కు తీసుకున్నప్పటికీ ఆమెను మానభంగం చేసినట్లు ఆరోపింపబడిన గేరి డాట్‌సన్‌ను న్యాయమూర్తి కొద్ది రోజులు బెయిల్‌పై అనుమతించి తిరిగి మళ్లీ జైలుకి పంపారు.

ఒకసారి చెప్పిన సాక్ష్యాన్ని వెనక్కు తీసుకునే విషయంలో కోర్టులు ఎప్పుడూ గందరగోళంలో పడ్డాయి. ఎందుకంటే సాక్షులు తమ మనసులు మార్చుకోడానికి చాలా కారణాలున్నాయి. భయం వల్ల, లంచం ఆశచేత ఒక ఖైదీ లేక దోష పట్ల తప్పుగా చోటు చేసుకున్న సానుభూతితో వారు మనసు మార్చుకునే అవకాశం ఉంది. దీనికితోడు తుది నిర్ణయానికి ఒక ప్రాధాన్యత ఉన్నదని న్యూయార్క్ విశ్వవిద్యాలయం న్యాయ విద్యాలయానికి చెందిన మార్విన్ గూజెన్ హెమ్ అంటున్నారు. అది పందలాది ఖైదీలను బాధిస్తుందని, సాక్ష్యాన్ని వెనక్కు తీసుకునే విధంగా వారు ఇప్పుడు ప్రేరేపించ వచ్చునని హార్వర్డ్ ప్రముఖుడు అలెన్‌డెర్ షోవిట్జ్ అన్నారు.

ఫలితంగా సాక్ష్యాన్ని ఋజువు చేసే భారం ఇలాంటి కేసులలో తీర్పుని సవాలు చేసే వారిపైన, న్యాయమూర్తి పునర్ విచారణ చేసి ఇచ్చిన తీర్పుపై ఆధారపడి ఉంది.

తన స్నేహితుడి వల్లనే గర్భవతినయ్యానని తాను భయపడుతున్నందున 8 సం.ల క్రితం తాను అపహరింపబడటం మానభంగం చేయబడటానికి సంబంధించి మొదట ఇచ్చిన సాక్ష్యాన్ని కేథలిన్ క్రొవెల్ వెబ్ (23) ఉపసంహరించుకొని తరువాత చెప్పినదాన్ని విన్న తరువాత 1979 విచారణలో విన్న వాటికి భిన్నంగా ఆమె ప్రకటించిన వాటికి న్యాయమూర్తి శామ్యూల్స్ విలువనివ్వలేదు. ఆమె ప్రస్తుతం చెప్పే మాటలు అంత నమ్మశక్యంగా లేవని ప్రత్యేకంగా కొన్ని సంఘటనలని మాత్రమే ఆమె జ్ఞాపకం పెట్టుకున్నదని అన్నారు. శామ్యూల్స్ చికాగోలోని 'సన్‌టైమ్' పత్రిక విలేఖరిక ఆమె ప్రవర్తన వేరే విధంగా ఉన్నదని చెప్పారు.

ఒకసారిచ్చిన సాక్ష్యాన్ని ఉపసంహరించుకున్న దానిపై ఆధారపడి తీర్పుని రద్దు చేయడం చాలా అరుదు. ఈ విధంగా ఇల్లినాయిస్‌లో ఇప్పటికి ఒక్కటి కూడా జరగలేదు.

1974లో ప్రాథమిక హత్యా నేరంపై బ్లాక్ పాంథర్ ఫ్రాంక్ (పార్కీ) గ్రేస్ కేసులో తీర్పును ప్రతివాది, సాక్షి తమ సాక్ష్యాన్ని మార్చిన కారణంగా న్యాయమూర్తి రద్దు చేసారు. అయితే అంతకన్నా బలమైన సాక్ష్యాధారాలను పొందుపరిచినందువల్లనే గ్రేస్ న్యాయవాది విజయం సాధించాడు.

డాట్‌సన్ కేసులాంటి సమస్యకు శిక్షను తగ్గించడం లేదా రద్దు చేయడం ఒక్కటే సురక్షితమైన విధానం అని గుజెన్‌హెమ్ అన్నాడు. 25 నుంచి 50 ఏళ్ల డాట్సన్ శిక్షలో ఇప్పటికి దాదాపు 6 ఏళ్లు గడిచిపోయాయి. ఇది ఇల్లినాయిస్‌లో మానభంగం కేసులలో వేసే సగటు శిక్ష కన్నా 16 నెలలు ఎక్కువ.

వెబ్ తరఫున న్యాయవాది తమ కక్షిదారు తన కొత్త కథనంతో అబద్ధాలు చెపితే గ్రహించే రేడియో గ్రాహక పరీక్షలో కూడా ఉత్తీర్ణురాలయ్యిందని, దానివల్ల కూడా కొంతవరకు డాట్‌సన్‌పై దయ చూపటం ఆధారపడి ఉంటుందని వెల్లడి చేశాడు. కుక్‌కౌంటీ ప్రధాన ప్రాసిక్యూటరు రిచర్డ్ డెలీ సహితం డాట్‌సన్‌కి శిక్ష పడినప్పుడు అతడు విడుదల చేయబడాలని నమ్మాడు.

"ఈ గందరగోళం క్రిమినల్ న్యాయ వ్యవస్థ గౌరవానికే భంగం కలిగించే విధంగా ఉందని" డెలీ అన్నాడు. "ఏమైనా ప్రజల విశ్వాసాన్ని నిలుపుకోడానికి ఈ కేసుని ఎంత త్వరగా తేల్చేస్తే అంత మంచిదని" థామ్సన్ స్పష్టంగా అంగీకరించాడు. □